


# దిదుమ అనబడిన తోమా

*దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!*

**దిదుమ అనబడిన తోమా:** **యోహాను 11:16** అందుకు **దిదుమ అనబడిన తోమా ఆయనతో కూడ చనిపోవుటకు మన మును వెళ్లుదమని తన తోడి శిష్యులతో చెప్పెను.**

**దిదుమ అనబడిన తోమా didymus అనగా twins లేక కవలలు అని అర్థం. తోమాకు మరొక కవల సహోదరుడు ఉన్నాడు. వివరాలు మనకు తెలియదు.**

1. **యేసు ప్రభువు 12 మంది శిష్యులలో ఒకడు :**

   **మార్కు 3:17-19** జెబెదయి కుమారుడగు యాకోబు, అతని సహోదరుడగు యోహాను; వీరిద్దరికి ఆయన బోయనేర్గెసను పేరుపెట్టెను; బోయనేర్గెసు అనగా ఉరిమెడు వారని అర్థము. అంద్రెయ, ఫిలిప్పు, బర్తొలొమయి, మత్తయి, **తోమా,** అల్ఫయి కుమారుడగు యాకోబు, తద్దయి, కనానీయుడైన సీమోను, ఆయనను అప్పగించిన ఇస్కరియోతు యూదా అనువారు.

2. **తోమా అపోస్తలుడు :**

   **మత్తయి 10:2-4** ఆ పండ్రెండు మంది అపొస్తలుల పేర్లు ఏవనగా, మొదట పేతురనబడిన సీమోను, అతని సహోదరుడగు అంద్రెయ; జెబెదయి కుమారుడగు యాకోబు, అతని సహోదరుడగు యోహాను; ఫిలిప్పు, బర్తొలొమయి; **తోమా,** సుంకరియైన మత్తయి, అల్ఫయి కుమారుడగు యాకోబు, తద్దయియను మారు పేరు గల లెబ్బయి; కనానీయుడైన సీమోను, ఆయనను అప్పగించిన ఇస్కరియోతు యూదా.

3. **ప్రభువు చేత నియమింపబడినవాడు :**

   **మార్కు 3:15** అధికారము గలవారై **సువార్త ప్రకటించుటకును వారిని పంపవలెనని ఆయన పండ్రెండు మందిని నియమించెను.**

4. **దయ్యములను వెళ్ళగొట్టుటకు అధికారం కలవాడు మరియు సువార్త ప్రకటించేవాడు :**

   **మార్కు 3:13-15** ఆయన కొండెక్కి తనకిష్టమైన వారిని పిలువగా వారాయన యొద్దకు వచ్చిరి. వారు తనతో కూడ ఉండునట్లును **దయ్యములను వెళ్లగొట్టు అధికారము గలవారై సువార్త ప్రకటించుటకును వారిని పంపవలెనని ఆయన పండ్రెండు మందిని నియమించెను.**




5. ఆయనతో చనిపోవుటకు సిద్ధపడ్డ శిష్యుడు :

యోహాను 11:16 అందుకు దిదుమ అనబడిన తోమా ఆయనతో కూడ చనిపోవుటకు మనమును వెళ్లుదమని తనతోడి శిష్యులతో చెప్పెను.

ప్రభువైతే చనిపోయిన లాజరు వద్దకు వెళ్దాం అంటే తోమా ఇలాగున అర్థం చేసుకొని మాట్లాడాడు.

6. తోమా అర్థం కాని విషయమును ప్రభువును అడిగి తెలుసుకోనేవాడు :

యోహాను 14:5 అందుకు తోమా ప్రభువా, యెక్కడికి వెళ్లుచున్నావో మాకు తెలియదే; ఆ మార్గమేలాగు తెలియునని ఆయన నడుగగా

7. క్రీస్తు సహవాసంలో ఉన్నవాడు :

యోహాను 20:28 అందుకు తోమా ఆయనతో నా ప్రభువా, నా దేవా అనెను.

8. సందేహించేవాడు :

యోహాను 20:24,25 యేసు వచ్చినప్పుడు, పండ్రెండుమందిలో ఒకడైన దిదుమ అనబడిన తోమా వారితో లేకపోయెను గనుక తక్కిన శిష్యులు మేము ప్రభువును చూచితిమని అతనితో చెప్పగా అతడు నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను.

9. తోమా అవిశ్వాసి అయినాడు :

యోహాను 20:25 గనుక తక్కిన శిష్యులు మేము ప్రభువును చూచితిమని అతనితో చెప్పగా అతడు నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను.

10. తోమా ప్రభువు గాయాలలో వ్రేలు పెట్టి చూచిన వాడు :

యోహాను 20:27 తరువాత తోమాను చూచి నీ వ్రేలు ఇటు చాచి నా చేతులు చూడుము; నీ చెయ్యి చాచి నా ప్రక్కలో ఉంచి, అవిశ్వాసివి కాక విశ్వాసివై యుండుమనెను.

ఒక్కసారి మనలో బలహీనతలు ఒక్కసారిగా బలపడి మనలను అవిశ్వాసం లోకి నెట్టివేస్తాయి . నేను మూడవ దినమున తిరిగి లేస్తాను అని ప్రభువు ముందు నుంచే చెప్పిన తోమా నమ్మలేకపోయాడు. పైగా మిగతా వారు ప్రభువును చూడటం, తాను ఆ సమయంలో లేకపోవడం తోమాను బహుగా బాధించి ఉండవచ్చు.

ప్రభువు గాయాలు చూచిన తోమా నా ప్రభువా , నా దేవా అని ఒప్పుకోవడం శ్రేష్టం . అదలా ఉంచితే, భారత దేశానికి ప్రభువు పక్షంగా క్రీ . శ ....లో కేరళ రాష్ట్రానికి ఆ తరువాత తమిళనాడు రాష్ట్రానికి వచ్చి అనేక మందికి సువార్త ప్రకటించి, చెన్నై లోని st. thomes mount దగ్గర హతసాక్షి అయ్యాడు. ఇంతకు మించి భారత దేశానికి ఏ ఘనత కావాలో చెప్పండి.




క్రైస్తవ్యం అమెరికా మతమని మతోన్మాదులు బూర ఊదుతూ ఉంటారు. క్రీ. శ. 52 లో దక్షిణ భారత దేశానికి వచ్చాడు. అప్పటికి అమెరిక దేశాన్ని కొలంబస్ ఇంకా కనుగొనలేదు. అమెరికాను కొలంబస్ కనుగొనింది క్రీ. శ. 1492 లో. అంటే 1450 సం,,ల గ్యాప్ ఉంది.

సాక్ష్యాత్తు క్రీస్తు శిష్యుని రక్తం ఈ భారత భూమిలో చిందించబడింది. కనుకనే భారత దేశం లో క్రైస్తవ్యం వ్యాపించింది. ప్రొద్దున లేస్తే అమెరికా దగ్గర అన్నీ అడుక్కునే వారికి ఈ క్రైస్తవ మార్గం అంటే ఈసడింపు ఎందుకు కలుగుతుందో అర్ధం కాదు. అమెరికా వాళ్ళ దగ్గర అన్నీ కావాలి. క్రీస్తు తప్ప.

మిషనరీ స్కూల్లో ఉచితంగా చదివి, మిషనరీ హాస్పిటల్స్ ఉచిత వైద్యం పొంది ఈ రోజు కొన్ని తరాల లబ్ధి పొందిన తరువాత కృతజ్ఞత కలిగి ఉండటం మాని విషం కక్కుతున్నారు . ఆ మిషనరీల పుణ్యమా అని విద్య , వైద్యం, బ్యాంకింగ్, అంటరాని తనం రూపుమాపటం , కుల గజ్జి పారద్రోలడం , బడుగు వర్గాలు సంక్షేమం , సతీసహగమనం రూపుమాపడం, ఆడపిల్లల చదువు, సాంకేతిక నైపుణ్యం, పోస్టాఫీసులు, ఇలా వ్రాసుకుంటూ పోతే పెద్ద list. చివరికి వీరు మాటలాడే english ఎవరిదో ?

Jawarharlal Nehru గారు తన కాబినెట్ లోని మంత్రికి ఒక మాట చెప్పారు. Christiantity is like a wild fire. Don’t play with it. అని

భారతదేశం లాంటి అపనమ్మిక గల వారి దగ్గరకు తోమా ఎందుకు పంపబడ్డాడో మనం అర్ధం చేసుకోవాలి. విశ్వాసంలో బలహీనుడు, బలాడ్యుడుగా మారి అలాంటి బలహీనులను బలపరచటానికై పంపబడ్డాడు. మనం కూడా తోమా లాగా మన ప్రాంతాల్లో నమ్మకమైన సేవ చేసి హత సాక్షులవుదాం. హత సాక్షులు కావటానికి ఒక మంచి Training Center మందిరమే. ఒక తర్ఫీదు కాలం లెంట్.

హత సాక్షులుగా మనమందరము మారటానికి పరిశుద్ధాత్మ దేవుడు సహాయం దయచేయును గాక! ఆమేన్...! ఆమేన్...! ఆమేన్...!